క్లుప్తంగా

రేపు పోస్టాఫీస్ సేవలకు అంతరాయం

శంషాబాద్ రూరల్: వినియోగదారులకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు తపాలా శాఖ పోస్టల్ టెక్నాలజీ ఐటీ 2.0ను ప్రవేశపెడుతున్నట్లు సౌత్ ఈస్ట్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ హైమావతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 నుంచి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా డివిజన్ పరిధిలో జూలై 7న అన్ని పోస్టాఫీసులో ఎలాంటి లావాదేవీలు జరగవని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆమె కోరారు.

నేడు బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రాం జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 6న బాబూ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలను బీజేఆర్ చౌరస్తా ఆరాంఘర్ వద్ద ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, కోశాధికారి మంగలారం శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దళిత సంఘాలు, వివిధ కుల సంఘాలు, రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలి

శంషాబాద్ రూరల్: భూమి ఉన్న రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్వేత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దీని ద్వారా రైతులకు భూ ఆధార్ నంబర్ కేటాయిస్తారని పేర్కొన్నారు. మల్కారం, హమీదుల్లానగర్ క్లస్టర్ల వారీగా ఆయా రైతు వేదికల వద్ద రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఆధార్ కార్డుతో పాటు దానికి లింక్ చేసిన మొబైల్ నంబర్ ఇవ్వాలని సూచించారు.

హైదర్షాకోట్ జెడ్పీ పాఠశాలలో అదనపు గదుల ప్రారంభం



బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ జెడ్పీ పాఠశాలలో ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, రౌండ్ టేబుల్ సంస్థ వారు నిర్మించిన అదనపు తరగతి గదులను శనివారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ప్రతినిధులు బ్రెన్ హేక్స్, నిర్మల, కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థల సహకారంతో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అలాగే హైదర్షాకోట్ ప్రాథమిక పాఠశాలలో ఇంతకుముందు నిర్మించిన తరగతి గదులను కూడా సందర్శించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సంతోషిరాజిరెడ్డి, పుష్ప శ్రీనివాస్‌రెడ్డి, గండిపేట మండల ఎంఈవో విజయ్‌కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కవిత, ప్రధానోపాధ్యాయుడు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పడకేసిన.. పారిశుద్ధ్యం..!



- అధ్వానంగా శాస్త్రిపురం డివిజన్
- ఎక్కడపడితే అక్కడే చెత్తాచెదారం
- కంపుకొడుతున్న కాలనీలు
- ఇబ్బందుల్లో స్థానికులు
- పట్టని అధికారులు







రహదారుల పక్కన పేరుకుపోయినా చెత్తాచెదారం

శాస్త్రిపురం: శాస్త్రిపురం డివిజన్‌లో పారిశుద్ధ్యం పడకేసింది. కాలనీల్లోని చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తరలించకపోవడంతో బస్తీలన్నీ కంపు కొడుతున్నాయి. ఈ విషయమై అధికారులు, సిబ్బందికి పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అసలే వర్షాకాలం.. డివిజన్ పరిధిలో ఇప్పటికే చాలామంది సీజనల్ వ్యాధుల బారిన పడ్డారు. దీనికితోడు బస్తీల్లోని డ్రైనేజీలు పొంగిపొర్లుతుండడంతో రోడ్లన్నీ అధ్వానంగా మారడంతో పాటు దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమల నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు అంతంత మాత్రంగానే ఉంటుండడంతో సమస్య రోజురోజుకు అధికమవుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని శాస్త్రిపురం డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



స్పెక్ట్రం విల్లాల వద్ద బాక్స్ కల్వర్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ: మౌలిక వసతుల కల్పకనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండలో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన వాటికి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశలవారీగా ప్రాధ్యానత క్రమంలో పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీప్‌కుమార్, మున్సిపల్ డీఈ శివసాయి, ఏఈ సంజయ్, మేనేజర్ శ్రీధర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ టి. మల్లేశ్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కె. వేణుగౌడ్, మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కె. నరేందర్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

చెత్తను ఆటో రిక్షా కార్మికులకే అందించాలి



చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ: ప్రజలు తమ ఇంట్లోని చెత్తను వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే ఆటో రిక్షా కార్మికులకు అందించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. '100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధి మలుపు' కార్యక్రమంలో భాగంగా 8వ డివిజన్‌లోని భవానీనగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. అలాగే అండర్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజీకుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ గీత, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్నాం

మణికొండ: విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామని ఇబ్రహీంబాగ్ డీఈ రమేశ్‌చంద్ర అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలు కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులతో అలకాపూర్ టౌన్‌షిప్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలో చెట్ల కొమ్మలు తగలడం, పడిపోవడం, వైర్లు తెగిపోవడం లాంటి సమస్యలతో సరఫరాలో అంతరాయం కలుగుతోందన్నారు. తమ అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి సత్వరమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నారన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వాడాలని, సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. అలాగే విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారాయని, వాటి వివరాల బ్రోచర్‌లను అందించారు. పలు కాలనీల్లో విద్యుత్ స్తంభాలు మార్చాలని, వైర్లను సరిచేయాలని, అలాగే చెట్ల కొమ్మలు తొలగించాలని పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే పరిష్కరిస్తామని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో ఏఈ సంతోష్‌కుమార్, ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ, పలు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో విద్యుత్ డీఈ, కాలనీల ప్రతినిధులు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

మైలార్‌దేవ్‌పల్లి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అడికే రాజు ఆధ్వర్యంలో సభ్యులు శనివారం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు రాధాకృష్ణా, రఘు, రవీందర్, హన్మాండ్లు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడిగా అజయ్‌కుమార్

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడిగా వి.అజయ్‌కుమార్‌ను నియమించారు. మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బీఆర్‌ఎస్వీ ఉపాధ్యక్షుడు ముఖేష్, నియోజకవర్గ అధ్యక్షుడు గౌతమ్ హాజరుకాగా వారి సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో విద్యార్థులకు అనేక సమస్యలు ఉన్నాయని, వాటిపై పోరాటం చేయాలన్నారు. అనంతరం మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్వీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శశాంక్, ప్రధాన కార్యదర్శిగా సాయితేజ, ఉపాధ్యక్షుడిగా ఆదర్శ్, కార్యదర్శిగా కరుణాకర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ధన్‌రాజ్, సభ్యులుగా శ్రీకర్, అరుణ్, అనిల్, గణేశ్, సంతోష్, మనోజ్‌కు నియామక పత్రాలను అందజేశారు. బీఆర్‌ఎస్ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు డి.సీతారాం, ప్రధాన కార్యదర్శి జి. నరేందర్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, అధికార ప్రతినిధి ఉపేంద్రనాథ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధి పనుల పరిశీలన

మైలార్‌దేవ్‌పల్లి: భవానీకాలనీలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఫ్లోరింగ్, రోడ్డు పనుల్లో ఎక్కడ నాణ్యతా లోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చక్రధర్, లక్ష్మణ్, రూపేశ్, సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, బాలరాజ్, సురేశ్ ముదిరాజ్, వందనం, చంద్రకాంత్, నాగరాజు, హరికృష్ణ, సుగుణచంద్, లక్ష్మణ్, ఎన్ను శంకర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు

బండ్లగూడ: భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోకరి సురేశ్‌గౌడ్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబానగర్ కాలనీలో సాయిబాబా ఆలయం వద్ద ఏర్పాట్లను శనివారం పరిశీలించి టెంపుల్‌కు వెళ్లే దారిని శుభ్రం చేయించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితేనే లక్ష్య సాధన



ఏజీవర్సిటీ: విద్యార్థులు ప్రణాళికతో చదివితేనే లక్ష్యాన్ని చేరుకుంటారని రైల్వే సౌత్ సెంట్రల్ చీఫ్ పర్సనల్ అధికారి ఎస్ రమణారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్‌లోని కొండా లక్ష్మణ్ ఉద్యానవన విశ్వవిద్యాలయం యాన్యువల్ డేను శనివారం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక, ఆటలు, లిటరీ విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కాలేజీ డీన్ చీనా నాయక్, తెలంగాణ ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శంకరయ్య, డాక్టర్ ప్రశాంత్, కళాధర్‌బాబు, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీగూడలో పూరి జగన్నాథ రథయాత్ర



మైలార్‌దేవ్‌పల్లి: హౌసింగ్ బోర్డు కాలనీలో పూరి జగన్నాథ రథయాత్రను శనివారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్దన్, శ్రీకాంత్‌రెడ్డి, శంకర్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



కీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి

మణికొండ: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని గ్రేటర్ అలకాపూర్ గేటెడ్ కమ్యూనిటీస్ అసోసియేషన్ (గర్వా) అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. అలకాపూర్ టౌన్‌షిప్ నేతాజీ పార్క్‌లో సీఐఎస్‌సీఈ స్పోర్ట్స్, గేమ్స్ జోనల్ చాంపియన్ షిప్ బాస్కెట్ బాల్ పోటీలను ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ సహకారంతో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఆదివారం సాయంత్రం వరకు పోటీలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బండ్లగూడ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ డివిజనల్ ఇంజినీర్ యాదయ్య పేర్కొన్నారు. లిబ్దామ్ విలాస్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు శనివారం శుభ్రత, పచ్చదనం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన వెంటనే చెత్త డంపింగ్, ప్రధాన రహదారి వద్ద అడ్డంకులను తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వన మహోత్సవంలో విద్యార్థులు

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ, వైఎస్సార్ ఎన్‌క్లేవ్ కాలనీలో శనివారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో వాసవి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ సాయి ప్రసాద్ విద్యార్థులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వనాల పెంపుతోనే వాతావరణ సమతుల్యం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర్‌రావు, వసంతలక్ష్మి, వైఎస్సార్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగరాజు, వెంకటేశ్వరకాలనీ అధ్యక్షుడు ఉపేంద్రనాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పద్మారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

అత్తాపూర్: మొక్కలు నాటి సంరక్షించాలని గ్రీన్ పీస్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భైరి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. అత్తాపూర్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటి విద్యార్థులకు చెట్ల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న డివిజనల్ ఇంజినీర్ యాదయ్య



వైఎస్సార్ కాలనీలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు